ప్రజల చేతిలో

www.ayudamdaily.com

ఆయుధం

The Common People's Voice

ఆదివారం | అక్టోబరు 04, 2026 | సంపుటి : 7 | సంచిక : 106 | పేజీలు : 2



ఉద్యమకారులకు అండగా
నిలుస్తున్న ప్రజా ప్రభుత్వం

- లింగాల కేదారి కుటుంబానికి రూ.10లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత : ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ, ఆయుధం:

ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన లింగాల కేదారి, పుష్పలత దంపతుల కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన రూ.10 లక్షల ఆర్థిక సాయం చెక్కును శనివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు అందజేశారు.

కేదారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆనాటి ఉద్యమకారులకు ఆపన్నహస్తం అందిస్తూ అండగా నిలిచిన లింగాల కేదారి సేవలను తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం గుర్తించి, ఆయన కుటుంబానికి ఆర్థిక చేయూత అందించిందని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సమయంలో పోరాడిన ఉద్యమకారులను ప్రజా ప్రభుత్వం గౌరవిస్తుందని, రానున్న రోజుల్లోనూ ఉద్యమంలో పాల్గొని పోరాటం చేసిన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తుందని అన్నారు. కేదారి కుటుంబం ప్రస్తుత కష్టకాలంలో తాను వ్యక్తిగతంగా కూడా అండగా ఉంటానని, తన వంతుగా కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటానని ఎమ్మెల్యే నాయిని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి, ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఆస్పత్రుల నిర్మాణ పనుల్లో
వేగం పెంచండి



- విద్య, వైద్య శాఖలపై సీఎంవో అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలల్లో సౌకర్యాల కల్పనపై అధికారులకు దిశానిర్దేశం
- సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్, ఆయుధం: ఉస్మానియా ఆసుపత్రి, వరంగల్ సూపర్ స్పెషాలిటీ, ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఆసుపత్రులకు సంబంధించి వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను గుర్తించి నియామక ప్రక్రియను కూడా మొదలుపెట్టాలని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యానికి సంబంధించిన క్షేత్రస్థాయి పరిస్థితులపై ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ నివాసంలో సీఎంవో అధికారులతో జరిగిన సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆసుపత్రుల నిర్మాణం, వాటి పురోగతి పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని ఆదేశించారు. నిర్మాణాలు పూర్తయ్యేనాటికి ఆసుపత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేసి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని చెప్పారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో పాటు అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, ఆసుపత్రులను విధిగా సందర్శించాలని స్పష్టం చేశారు.

జిల్లా స్థాయిలో ప్రతి వారం వీటిపై సమీక్ష నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను చేపట్టాలని తెలిపారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పైనా సమావేశంలో చర్చించారు. సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. త్వరలోనే ఏర్పాట్లను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కె.రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వయోవృద్ధులు ఆనందంగా గడపాలి



- వయోవృద్ధుల అనుభవాలను భావితరాలకు అందించాలి
- హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్
- అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

2 లో

నాలా అనుమతి లేని నివాస భూములకు
రిజిస్ట్రేషన్

- 5న హనుమకొండ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ
- ఇండియా కూటమి పార్టీల ఉమ్మడి పిలుపు

హైదరాబాద్, ఆయుధం: రాష్ట్రంలో 22ఏ భూముల సమస్యల పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వంమరో కీలక నిర్ణయం తీసుకుంది. నాలా అనుమతి లేకుండా నివాస వినియోగంలోకి వచ్చిన పట్టాభూముల రిజిస్ట్రేషన్ చేయాలని నిర్ణయించింది. నాలా రుసుము చెల్లిస్తే అర్హత ఉన్న భూముల రిజిస్ట్రేషన్లు చేయాలని తీర్మానించింది. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. అర్హత ఉన్న అన్ని దరఖాస్తులను కాలపరిమితిలో పరిష్కరించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. 22ఏ భూ సమస్యల పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వం ఇప్పటికే ఐదు జీవోలు జారీ చేసింది. ఈ సమస్య పరిష్కారంపై అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసింది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, మున్సిపల్ అనుమతులు ఉన్న 22ఏ ఇళ్లు, ఫ్లాట్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి మంజూరు చేసింది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న యూఎల్‌సీ దరఖాస్తుల పరిష్కారానికి ఉత్తర్వులు జారీ చేసింది.

బీజేపీ ఏజెంట్ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలి



హనుమకొండ, ఆయుధం: బీజేపీ ఏజెంట్, కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేష్‌కుమార్ ను తొలగించాలని ఇండియా కూటమి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ హరిత హోటల్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఇండియా కూటమి నాయకులు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్.నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, జి.ప్రభాకర్ రెడ్డి, న్యూ డెమొక్రసీ జిల్లా నాయకులు నున్నా అప్పారావు, తెలంగాణ జన సమితి నాయకులు చిల్లా రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, అర్హులైన సామాన్యుల, పేదల ఓట్లను అక్రమంగా తొలగిస్తున్నారని మండిపడ్డారు.ప్రజాస్వామ్యాన్నిఅపహాస్యం చేస్తున్న సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.గతంలో మాదిరిగా సీఈసీ ఎంపిక ప్రక్రియలో చీఫ్ జస్టిస్ ను భాగస్వామ్యం చేయాలన్నారు. తొలగించిన ప్రతి ఒక్క ఓటును వెంటనే పునరుద్ధరించాలని, అలాగే వివాదాస్పదంగా మారిన ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దొడ్డిదారిన సీఈసీ ని ఉపయోగించుకునే మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేసే వరకు ఇండియా కూటమి దేశవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తాయని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. అడ్డదారిలో అధికారంలోకి వచ్చేందుకు బిజెపి ఎన్నికల కమిషన్ ను ఉపయోగించుకున్నదని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మొదటి నుండి చేస్తున్న ఆందోళన నిజమైందని అన్నారు. మొదట ఈడీ, సీబీఐని ఉపయోగించి ప్రతిపక్ష నాయకులను బీజేపిలో చేర్చుకున్నారని, నేడు ఓట్ చోరీకి పాల్పడుతూ అక్రమంగా ఎన్నికలలో గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎన్నికలలో ఓట్ చోరీపై నోరు మెదపడం లేదని అన్నారు. ఇండియా కూటమి దేశవ్యాప్తంగా ఓట్ చోరీపై ఆందోళనకు పిలుపునిచ్చిందని, ఈ నెల 5న హనుమకొండలోని అంబేద్కర్ జంక్షన్ నుండి ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్ వరకు వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. విలేఖరుల సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి అనిల్ ప్రియాంక, నాయకులు మార్క విజయ్ కుమార్, బంక సరళ, సంపత్, పింగళి వెంకట్రామ్ రెడ్డి, రవీందర్, బోడ డిన్న, సిపిఐ నాయకులు ఆదరి శ్రీనివాస్ తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, ఎన్ఏ స్టాలిన్, మునిగాల బిక్షపతి, సిపిఎం నాయకులు బొట్ల చక్రపాణి, టి.ఉప్పలయ్య, వీరన్న, వెంకట్ పాల్గొన్నారు.



బీజేపీ సహ సంఘటన
కార్యదర్శిని కలిసిన వన్నాల



హైదరాబాద్, ఆయుధం: హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర సహ సంఘటన ప్రధాన కార్యదర్శి దశరథ్ ను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర, రాష్ట్ర బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు కొత్తగా నియామకమైన రాష్ట్ర సహ సంఘటన ప్రధాన కార్యదర్శి దశరథ్ డాక్టర్ వన్నాల వెంకటరమణ తో మాట్లాడుతూ.. ఇకనుండి వరంగల్ జిల్లా కేంద్రంగా తన ప్రణాళికను, పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నానని తెలిపారు. త్వరలో వరంగల్ పర్యటన ఉంటుంది అని వారు తెలియచేశారు. ఇందుకు డాక్టర్ వన్నాల వెంకటరమణ, దశరథ్ కి హృదయ పూర్వకంగా ఆహ్వానం పలికారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పాల్గొన్నారు.



2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్
ఊ సేలేదు

- 30వేల ఉద్యోగాలిచ్చానని రేవంత్ సిగ్గులేని మాటలు
- కొట్లాడి, ప్రభుత్వాన్ని నిలదీయాలంటే మాకు బలం ఇవ్వాలి
- మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన

వర్ధన్నపేట, ఆయుధం: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ హామీ ఊసేలేదని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ విమర్శించారు.

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని సోషల్ మీడియా వారియర్స్ తో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ అవగాహన, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ సిగ్గు లేకుండా 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని చెబుతున్నాడని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చిన అని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండానే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన అని మనల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గెలిచే వరకు ఒక మాట. గెలిచిన తర్వాత మరొక మాట. ఇలాంటి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేలా నిలదీయాలంటే ప్రశ్నించే వ్యక్తులు కావాలని అన్నారు. మీ తరపున కొట్లాడాలంటే... ప్రభుత్వాన్ని నిలదీయాలంటే మీరు మాకు బలం ఇవ్వాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఆరు నెలల్లోనే ఈ ప్రభుత్వం రైతులు, మహిళలు, (...: తరువాయి 2 లో..)





స్మిత్ మచ్చర్‌కు దుబాయ్
యువరాజు పరామర్శ

జాతీయం, ఆయుధం:

ప్లై దుబాయ్ విమాన ఘటనలో తీవ్రంగా గాయపడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్ ప్రస్తుతం యూఏఈలోని అబుధాబీలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఆయన వేగంగా కోలుకుంటున్నారని యూఏఈలోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. "భారత ధైర్యశాలి కెప్టెన్ స్మిత్ మెరుగైన వైద్య సంరక్షణలో ఉన్నారు. వేగంగా కోలుకుంటున్నారు. ఆయన కుటుంబ సభ్యులు, స్థానిక అధికారులతో టచ్‌లో ఉన్నాం. యూఏఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు" అని భారత ఎంబసీ తెలిపింది.

మరోవైపు.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్మిత్‌ను యూఏఈ ఉప ప్రధాని, దుబాయ్ యువరాజు హమ్దాన్ బిన్ మహమ్మద్ అల్ మక్తూమ్ పరామర్శించారు. "ప్రయాణికుల ప్రాణాల విషయంలో అత్యంత ధైర్యసాహసాలు కనబర్చిన పైలట్‌ను పరామర్శించాను. ఆయన మా బృందంలో, దేశ చరిత్రలో ఒక భాగం. యూఏఈ ఆశయాలకు ప్రతీకగా నిలవడం మాకు గర్వకారణం" అని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

దేవీ శరన్నవరాత్రుల
మహోత్సవాలకు రండి

- జిల్లా కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందజేత

హనుమకొండ, ఆయుధం: భద్రకాళి దేవాలయంలో నిర్వహించనున్న శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా నిర్వహించే ప్రత్యేక ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి కి దేవాలయ ఆలయ కార్య నిర్వహణ అధికారి సునీత, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆహ్వాన పత్రికను శనివారం కలెక్టరేట్ లో అందజేశారు. భద్రకాళి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా ఈ నెల 11 నుంచి 21వ తేదీ వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, కల్యాణోత్సవం, ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కు ఆలయ ఈవో, ప్రధానార్చకులు తెలిపారు. ఈ కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ తప్పకుండ విచ్చేయాలని వారు కోరారు.



హాకీలోనూ మనదే స్వర్ణం..

భారత్ @ 4

జాతీయం, ఆయుధం:

ఆసియా క్రీడల్లో భారత్ పురుషుల హాకీ జట్టు స్వర్ణం సాధించింది. ఇవాళ భారత్ ఖాతాలో నాలుగు బంగారు పతకాలు చేరాయి. దీంతో మెడల్స్ పట్టికలో టీమ్ఇండియా 85 పతకాలతో నాలుగో స్థానానికి చేరుకుంది. ఇందులో 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలు ఉన్నాయి. దీంతో ఆసియా క్రీడలు 2026 ఎడిషన్‌లో భారత్ ప్రయాణం దాదాపు ముగిసింది. మలేసియాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ 51 తేడాతో విజయం సాధించింది. ఆరంభం నుంచి ఇరు జట్లూ గోల్స్ కోసం పోటీ పడ్డాయి. 11వ నిమిషంలోనే భారత్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచాడు. దీంతో భారత్ 10 ఆధిక్యం సాధించింది. అయితే, 14వ నిమిషంలో మలేసియా గోల్ సాధించి సమం చేసింది. మళ్లీ 23వ నిమిషంలో భారత్ తరఫున లక్రా గోల్ కొట్టాడు. అక్కడ నుంచి మలేసియాకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా భారత ప్లేయర్లు విజృంభించారు. రెండో హాఫ్‌లో మరింత దూకుడుగా ఆడారు. మొత్తం ఐదు గోల్స్ చేసి విజయం ఖాయం చేసుకుని బంగారు పతకం సాధించారు. దీంతో ఒకే ఎడిషన్‌లో మహిళల, పురుషుల విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించడం ఇదే తొలిసారి.

అంతిమ్‌కు రజతం.. దీపక్‌కు కాంస్యం

మహిళల 53 కేజీల విభాగంలో రెజ్లర్ అంతిమ్ పంఘాల్ ఫైనల్‌లో ఓడిపోయింది. దీంతో రజతంతో సరిపెట్టుకుంది. ఇక 97 కేజీల పురుషుల రెజ్లింగ్‌లో దీపక్ పునియాకు కాంస్యం దక్కింది.

చైనానే టాప్.. కానీ

ఆసియా క్రీడల్లో అత్యధిక పతకాలు సాధించిన దేశంగా చైనా నిలిచింది. 167 స్వర్ణాలు, 89 రజతాలు, 83 కాంస్యాలు ఉన్నాయి. మొత్తం 339 పతకాలను సాధించింది. గత ఎడిషన్‌తో పోలిస్తే చైనా పతకాలు తగ్గాయి. 201 స్వర్ణాలు, 111 రజతాలు, 71 కాంస్యాలతో 383 పతకాలను అప్పుడు చైనా సొంతం చేసుకుంది. ఇక ఈసారి ఆతిథ్య జపాన్ గతం కంటే చాలా మెరుగ్గా పతకాలను సాధించడం గమనార్హం. 2022లో 188 సాధించగా.. ఈసారి 265 పతకాలకు చేరుకుంది. కొరియాకి కూడా 190 నుంచి 149కి తగ్గిపోయాయి. భారత్ గత ఎడిషన్‌లో 107 రాగా.. ఈసారి 85 పతకాలు మాత్రమే వచ్చాయి.

వయో వృద్ధులు ఆనందంగా గడపాలి

- వయోవృద్ధుల అనుభవాలను భావితరాలకు అందించాలి
- హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ, ఆయుధం: వయోవృద్ధులు గతాన్ని తలచుకుని బాధపడకుండా, ఎలాంటి ఉద్రేకాలకు లోనుకాకుండా ప్రశాంతంగా వర్తమానాన్ని ఆనందంగా గడపాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. కుటుంబంలో, సమాజంలో ఓర్పుతో సర్దుబాటు అవుతూ తమ విలువైన అనుభవాలను భావి తరాలకు అందించాలని కోరారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమం లో భాగంగా హన్మకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ , గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన జిల్లా స్థాయి అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆరోగ్యవంత మైన, విలువలతో కూడిన సమాజ నిర్మాణంలో వయో వృద్ధుల అనుభవాలు ఎంతో కీలకమన్నారు. వయో వృద్ధుల అనుభవాలను పిల్లలతో పంచుకోవడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి, భయం లేకుండా వేదిక లపై మాట్లాడే సామర్థ్యం, ఆసక్తి పెరుగుతున్నాయని తెలిపారు. వయోవృద్ధులు కృంగిపోకుండా ప్రశాంత మైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, గతాన్ని గు ర్తుచేసుకుని బాధపడకుండా ప్రస్తుతాన్ని సంతోషంగా ఆస్వాదించాలని సూచించారు. వయోవృద్ధులను గౌరవిస్తూ, వారి హక్కులను కాపాడుతామని, వారికి ప్రేమ పూర్వక రక్షణ కల్పిస్తామని అందరిచేత కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు, వయోవృద్ధులను సన్మానించా రు. వయోవృద్ధుల చట్టం మరియు ట్రిబ్యునల్ కోర్టు పైన గెస్ట్ లెక్చర్ ను సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి అవగాహన కల్పించారు, వృద్ధులకు ఏ సమస్యలు వచ్చినా ట్రిబ్యునల్ కోర్టు ను సంప్రదించాలని తన నెంబర్ 9177362072 సైతం సంప్రదించవచ్చని డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు. కార్య క్రమంలో అడిషనల్ కలెక్టర్ శేషాద్రి అడిషనల్ కలెక్ట ర్ (లోకల్ బాడీస్), జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, పీడీ డీఆర్డీఏ శ్రీనివాస్, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి, డిడబ్ల్యు .ఓ విశ్వజ, జిల్లా వయోవృద్ధుల కమిటీ ప్రెసిడెంట్ చం ద్రమౌళి, నర్సయ్య, కమిటీల, ప్రవీణ్, వివిధ సంస్థల సభ్యులు, సభ్యులు, రవికిరణ్, సిందు, కళ్యాణి, సీడీ పీఓలు, సూపర్‌వైజర్లు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, వయోవృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రోహిత్ వేముల చట్టంకై ఐక్యంగా పోరాడుదాం

- రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు పిలుపు



హనుమకొండ, ఆయుధం: యూనివర్సిటీలలో, కాలేజీలలో పీడిత కులాల నుండి వచ్చిన విద్యా ర్థుల పై కులవివక్ష చూపడం వలన డ్రాప్ అవుట్లు, ఆత్మహత్యలు పెరుగుతున్నాయని వీటి నివారణకు రోహిత్ వేముల చట్టం కోసం ఐక్యంగా పోరాడు దామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శనివారం కాకతీయ యూనివర్సిటీలోని జాఫర్ నిజాం హాల్లో అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేయూ కన్వీనర్ దండు నవకిరణ్ అధ్య క్షతన "రోహిత్ వేముల యాక్ట్" పై వివిధ విద్యార్థి సంఘాల, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ యూనివర్సిటీ ప్రొఫెసర్, విద్యా పరిరక్షణ కమిటీ కార్యదర్శి ప్రొఫెసర్ కె.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రెండువేల సంవత్సరాలకు పైగా విద్యకు దూరం చేయబడ్డ అణగారిన వర్గాలు యూనివర్సిటీ విద్యలోకి, కాలేజీ విద్యలోకి ప్రవేశిం చడమే ఒక మహత్తర పోరాటమని ఆయన అన్నారు. అటువంటి విద్యార్థులను అక్కున చేర్చుకుని చదువు చెప్పే బదులు "మీకు చదువు రాదు" " మీరు పాస్ కాలేరు" అని ఆత్మన్యూనత భావానికి గురి చేయడం, స్కాలర్షిప్, ఫెలోషిపులు తగ్గించడం లేదా ఆలస్యంగా ఇవ్వడం, రియంబర్స్మెంట్ ఉన్నా వీరి దగ్గర నుండి బలవంతంగా ఫీజులు వసూలు చేయడం లాంటి కొత్త రూపాలలో కులవివక్ష రాజ్యమేలుతుందని ఆయన వివరించారు. ASA రాష్ట్ర మాజీ అధ్యక్షులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ దొంత ప్రశాంత్ మాట్లాడుతూ.. అణగారిన కులాల నుండి వచ్చిన లక్షలాదిమంది విద్యార్థులు డ్రాప్ అయి ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వందలాది మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అందుకే ఈ కుల వివక్షను రూపుమాపడానికి తెలంగాణలో రోహిత్ వేముల చట్టం తీసుకురావడానికి మనమం దరము కలిసి కృషి చేద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు. కాకతీయ యూనివర్సిటీ డెవలప్మెంట్ అథారిటీ ప్రొఫెసర్ వై.వెంకయ్య మాట్లాడుతూ..సమాజంలో జరుగుతున్న వివక్షతను తిప్పి కొట్టకపోతే..మనం బానిసలుగా బతకాల్సిందేనని ఆయన హెచ్చరించా రు. కేయూ కాలేజెస్ డెవలప్మెంట్ కౌన్సిల్ ప్రొఫెసర్ వరలక్ష్మీ మాట్లాడుతూ..విద్యాలయాల్లో వివక్షత నిర్మూలనకు వేముల రోహిత్ చట్టం తప్పకుండా కావాలన్నారు. కేయు ప్రొఫెసర్ జి.సమ్మయ్య మా ట్లాడుతూ.. బహుజనుల తల రాతను మార్చే రా జ్యాంగాన్ని సంపితే మనమంతా చనిపోయినట్లేనని, రాజ్యాంగ రక్షణే మనకు రక్షణ అని అన్నారు. కేయూ ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయిస్ నాయకులు డాక్టర్ పుల్ల శ్రీ నివాస్ మాట్లాడుతూ మానసికంగా ఐక్యమై క్షేత్ర స్థాయిలో ఈ ఉద్యమాన్ని తీసుకుపోవాలని ఆయన కోరారు. న్యాయవాది బండి మొగిలి మాట్లాడుతూ.. సాంఘికంగా మనమంతా చైతన్యం కావాలని ఆకాం క్షించారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ బిక్షాలు,, న్యా యవాది దండు మోహన్, డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు చుంచు రాజేందర్లతో పాటు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు దూడపాక శ్రీకృష్ణ, మంద నరేష్, శ్రవణ్, అన్నమయ్య, సాయికుమార్, రొడ్డ రాంబాబు, భారత్, రాజేష్, తదితరులు పాల్గొ న్నారు.

2లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలండర్ ఊసే లేదు

(మొదటి పేజీ తరువాయి..)

నిరుద్యోగులు, పెద్దమనుషులు ఇలా ప్రతి వర్గాన్ని మోసం చేసిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. ఐదు నెలల్లోనే ఐదేళ్ల అపఖ్యాతి మూటగట్టుకున్న ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని దుయ్యబ ట్టారు. అరచేతిలో వైకుంఠం చూపించి...అందరినీ మోసం చేసిన ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేద్దామా? ఆలోచించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ తినే పళ్లెంలో మన్ను పోసుకున్నామన్న ట్లుగా బాధపడుతున్నారని పేర్కొన్నారు. న్ని వర్గాల ప్రజలను మోసం చేసిన వాళ్లకు ఓటేద్దామా? పదేళ్ల పాటు నిజాయితీ గా పనిచేసిన కేసీఆర్ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు.

ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.... ఇంకా రెండేళ్లు అధికారం ఉండగానే కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థులను బలవంతంగా పెట్టాల్సిన దుస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ ఫెయిల్యూర్ కు నిదర్శనం అని అన్నారు. మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతి పక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ అన్ని రకాలుగా ని లదీసిందని.. విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచిందని అన్నారు. రాజకీయ పునరా వాసం కోసం కాంగ్రెస్ పార్టీకి,: రేవంత్ రెడ్డికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరు విధిగా ఓటరుగా నమోదై కాంగ్రెస్ ప్రభు త్వానికి బుద్ధి చెప్పాలని రాకేష్ రెడ్డి కోరారు.



మహిళా సంఘాల ద్వారా

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం

- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- తీగరాజు పల్లి లో ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాం నిర్మాణానికి శంకుస్థాపన

సంగెం, ఆయుధం: సంగెం మండలం తీగరా జుపల్లి గ్రామంలో సంగెం సంగమేశ్వర ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాం నిర్మాణానికి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి, రైతుల సంక్షేమా నికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధా న్యత ఇస్తోందని అన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకునేందుకు గోదాం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వ రులు చేయాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా మన్నారు. దామరలో మహిళలతో పరకాల ఇందిరా మహిళ డైరీ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.మహిళా సంఘాల ద్వారా పాడి పరి శ్రమను మరింత బలోపేతం చేసి, గ్రామీణ మహిళలకు స్థిరమైన ఉపాధి, ఆర్థిక స్వావలం బన కల్పిస్తామని అన్నారు. ప్రతి క్లస్టర్ లో ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాంలను ఏర్పాటు చేస్తామని అన్నారు.

జర్నలిస్టు వేముల సదానందంకు

'వల్లంకి తాళం' పుస్తక బహూకరణ

- హాజరైన మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు

వనస్థలిపురం, ఆయుధం: తెలంగాణ ఉద్యమ గళం, ప్రముఖ ప్రజావాగ్గేయకారుడు, శాసనమండ లి సభ్యులు గోరటి వెంకన్న రచించిన ప్రముఖ కవితా సంకలనం 'వల్లంకి తాళం' (పిట్ట గొరికిన పండు పోలిన కవితలు) గ్రంథాన్ని తెలంగాణ ఆన్‌లైన్ మీడియా వర్కింగ్ జర్నలి స్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికా రి, ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేతకు ఘనంగా బహూ కరించారు. వనస్థలిపురంలోని బీఎన్ రెడ్డి కాలనీలో గల గోరటి వెంకన్న నివాసంలో పలువురు ప్రముఖులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సహజ త్వానికి,తెలంగాణ గ్రామీణ జీవన సం స్కృతికి అద్దం పట్టేలా గోరటి వెంకన్న వెలువరించిన 'వల్లంకి తాళం' పుస్తకా న్ని వేములకు అందజేశారు. సమాజ హితాన్ని కాంక్షిస్తూ వెలువడే ఇలాంటి సాహిత్య రచనలు ఆలోచింపజేసేలా ఉంటాయని ఈ సందర్భంగా వేముల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధ న్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరా ములు, తెలంగాణ ఉద్యమకారులు పాశం యాదగిరి, చేగూరి మల్లేశం, సాదు శివాజీ తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా సమకాలీన సామాజిక, రాజకీయ అంశాలతో పాటు మీడియా పాత్రపై వారు కాసేపు చర్చించారు.



జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందే

- 10న "చలో ఢిల్లీ"కి సీజేపీ పిలుపు

జాతీయం, ఆయుధం: ముంబయిలోని శివాజీ పార్కులో వేలాది మందితో భారీ ప్రదర్శన నిర్వహిం చిన అనంతరం కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) మరో కీలక ప్రకటన చేసింది. భారత ఎన్నికల ప్రధాన కమిషనర్(సీఈసీ)జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయకపోతే అక్టోబర్ 10న దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మరోసారి పెద్ద ఎత్తున నిరస నకు దిగుతామని హెచ్చరించింది. ఇందుకోసం దేశం నలుమూలల నుంచి నిరసనకారులు దిల్లీకి తరలివస్తారని తెలిపింది. ఈ శాంతియుత ఆందోళ నలో ప్రజలు,పౌరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఎక్స్ పోస్టులో వెల్లడించారు.

ఈ దిల్లీ నిరసన అహింసా తత్వాన్ని కచ్చితంగా పాటిస్తుందని దీప్కే స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల విశ్వాసాన్ని కాపాడటానికి చరిత్రా త్మక శాసనోల్లంఘన నుంచి నిర్మాణాత్మక స్ఫూర్తిని పొందుతుందని దీప్కే పేర్కొన్నారు.

రోహిత్ శర్మ రికార్డు

అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి బ్యాటర్‌గా ఘనత



జాతీయం, ఆయుధం: వెస్టిండీ స్‌తో మూడో వన్డేలోనూ భారత స్టార్ ఆటగాడు రోహిత్ శర్మ దూకుడుగా ఆడాడు. అయితే, కాస్తలో సెంచరీని మిస్ చేసుకున్నా డు. రోహిత్ 85 బంతుల్లోనే 10 ఫోర్లు, 3 సిక్స్‌ల సాయంతో 92 పరుగులు చేశాడు. ఈ క్రమంలో ఓ ఘనతను రోహిత్ సాధించాడు.వన్డే క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా 10వేల పరుగులు చేసిన ఓపెనర్‌గా అవతరించాడు. ఇప్పటి వరకు ఆ రికార్డు సచిన్ పేరిట ఉండేది. క్రికెట్ దిగ్గజం 214ఇన్నింగ్స్‌ల్లో పూర్తి చేయగా.. రోహిత్ 202 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మైలురాయిని అందుకొన్నాడు.

సిక్స్‌ల జాబితాలోనూ..

రోహిత్ శర్మ అంటేనే సిక్స్‌లు కొట్టడంలో దిట్ట అని తెలుసు కదా. వెస్టిండీస్‌తో మూడు సిక్స్‌లు కొట్టాడు. దీంతో ఆ జట్టుపై అన్ని ఫార్మాట్లలో కలిపి 100 సిక్స్‌లు కొట్టిన తొలి ఆటగాడిగా రోహిత్ అవతరించాడు. రోహిత్ 68 మ్యాచుల్లో వంద మార్క్‌ను తాకాడు. ఇందులో వన్డేల్లో 47 సిక్స్‌లు ఉన్నాయి.

ప్రస్తుతం విండీస్‌తో మూడో వన్డేలో భారత్ 31 ఓవర్లకు నాలుగు వికెట్ల నష్టానికి 184పరుగులు చేసింది. క్రీజ్‌లో కేఎల్ రాహుల్ (18*), నమన్ ధిర్ (9*) ఉన్నారు. రోహిత్‌తోపాటు రుతురాజ్ గైక్వాడ్ (57) అర్ధశతకం చేశాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (1), విరాట్ కోహ్లీ (0) విఫలమ య్యారు.

గౌరవెల్లి ప్రాజెక్టు పనులు ముందుకు తీసుకెళ్లండి

- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ సమీక్ష
- భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, పర్యావరణ అనుమతులు, కాలువల పనులు, సవరించిన అంచనాలపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం



హైదరాబాద్, ఆయుధం: గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు భూసేకరణ వేగవంతం చేసి పనులను ముందుకు తీసుకెళ్లాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. గౌరవెల్లి రిజ ర్వాయర్ ప్రాజెక్టు పనుల పురోగతిపై సచివాలయంలో వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం (R&R), పర్యావరణ అనుమతులు, సవరించిన అంచనాలు, కాలువల పనులు, నీటి నిల్వలు తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా వివరించారు.

2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి చేతుల మీదుగా గౌరవెల్లి రిజ ర్వాయర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగింది. 2013 నాటికి సుమారు 57 శాతం పనులు పూర్తయ్యాయి. అనంతరం వివిధ పరిపాలనా కారణాలతో భూసేక రణ ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంది. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌ రవెల్లి ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి, గణనీయమైన పురోగతి సా ధించినట్లు అధికారులు మంత్రులకు వివరించారు. మిగిలిన భూసేకరణను కూడా వేగవంతం చేసి ప్రా జెక్టు పనులను ముందుకు తీసుకెళ్లాలని మంత్రులు అధికారులను ఆదేశించారు.

గౌరవెల్లి రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.17 లక్షల చొప్పున పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మంత్రులు సూచించారు.వివాహిత కుమార్తెలకు పు నరావాస ప్రయోజనాలు, పాత మరియు కొత్త ముంపు ప్రాంతాల పరిధిలోని కుటుంబాలకు సంబంధించిన అంశాలను కూడా సమావేశంలో సమీక్షించారు.

గౌరవెల్లి కాలువలకు సంబంధించిన భూసేకరణ పు రోగతిని కూడా మంత్రులు సమీక్షించారు. ఇప్పటికే పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసి, లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులు కొనసాగుతున్నాయని అధికా రులు వివరించారు. మిగిలిన భూసేకరణ ప్రక్రియ ను వేగవంతం చేసి కాలువల పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని మంత్రులు ఆదే శించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన తాజా పర్యావరణ అనుమతుల అంశంపై సమావేశంలో చర్చించారు. సంబంధిత కేంద్ర సంస్థల మార్గదర్శ కాలకు అనుగుణంగా అవసరమైన తాజా పర్యావ రణ అనుమతులు పొందేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయని వివరించారు. భూసేకరణ, పునరావా సం, ధరల పెరుగుదల తదితర కారణాల నేపథ్యంలో గౌరవెల్లి రిజర్వాయర్, కాలువలకు సంబంధించిన సవరించిన అంచనాలను ప్రభుత్వానికి సమర్పించి నట్లు అధికారులు తెలిపారు. మిగిలిన పనులకు పరి పాలనా అనుమతులు పొందిన అనంతరం టెండర్ల ప్రక్రియ చేపట్టనున్నట్లు సమావేశంలో వెల్లడించారు. ఎంఎంఆర్ ప్యాకేజీ3 పనులకు సంబంధించిన సవ రించిన అంచనాలు, అదనపు నిర్మాణాల ప్రతిపాదన లు, భవిష్యత్ కార్యాచరణపై కూడా సమీక్ష జరిగింది. అవసరమైన పర్యావరణ అనుమతులు, ఇతర ప్రభు త్వ అనుమతులు పొందిన వెంటనే గౌరవెల్లి రిజర్వా యర్ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధి కారులను ఆదేశించారు.

ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పెండింగ్ అంశాలను నీటిపారుదల, రెవిన్యూ శాఖల అధికారులు సమన్వ యంతో పరిష్కరించాలని సూచించారు. సమావేశం లో నీటిపారుదల శాఖ కార్యదర్శి ఇ. శ్రీధర్, భూసేక రణ పునరావాస కమిషనర్ శివకుమార్ నాయుడు, ఈఎన్సీ జనరల్ రమేష్ బాబు, ఈఎన్సీ ఓ&ఎం మధుసూదన్ రావు, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివా స్‌తో పాటు మూడు జిల్లాలకు చెందిన అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by **V.P.CHANDER.** On Behalf of **VNR MEDIA**. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695